RNI NO.APTEL/2013/49614

శ్రీమతి కాకర్ల పద్మజ ప్రధాన సంపాదకత్వంలో

# రాజనీతి

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 13 సంచిక : 172 అన్నమయ్య జిల్లా చీఫ్ ఎడిటర్ : కాకర్ల పద్మజ శుక్రవారం 03 జూలై 2026 పేజీలు : 04 వెల : రూ. 2/-

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సర్క్యులేట్ కాలడుతూ ఆంధ్రప్రజలందరి మన్ననలను పొందుతున్న రాజనీతి దినపత్రికకు జిల్లా వ్యాప్తంగా విలేకరులు కావలెను.

ఇతర వివరాలకు వెంటనే సంప్రదించండి:

కాకర్ల పద్మజ చీఫ్ ఎడిటర్

మొబైల్: 9618501530

# ప్రశ్నతో మొదలై... పల్లె సమస్యలకు బదులై..

# గ్రామాల వెలుగై నిలిచిన పవన్ కళ్యాణ్ !!

## -ఆంధ్రప్రదేశ్ వేదికగా అమలులోకి వచ్చిన వీబీ జీ రాం జీ.





రైల్వే కోడూరు **(రాజనీతి ప్రతినిధి)**: తిరుపతి జిల్లా , రైల్వే కోడూరు నియోజకవర్గం , ఓబులవారిపల్లె మండలం మంగంపేట సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. నేడు తొలి కార్యక్రమంగా ఫారం పాండ్ కి శంకుస్థాపన చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా డ్రెయిన్ నమూనా ప్రదర్శన. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ **(VB-G RAM G)** చట్టం ఆంధ్రప్రదేశ్ వేదికగా జాతీయ స్థాయిలో అమలులోకి వచ్చింది. వీబీ జీ రాం జీ చట్టంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధితో పాటు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని తెలిసేలా ఈ పంట కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుట్టారు

# తల్లికి వందనం రెండో విడత తేదీలు ఖరారు.. మంత్రి నారా లోకేష్ .



రేణిగుంట **(రాజనీతి ప్రతినిధి)**: తల్లికి వందనం' పథకం రెండో విడత నిధులను జూలై 16 నుంచి 18వ తేదీల మధ్య తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు (పీటీఎం) నిర్వహించే సమయంలోనే ఈ నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రేణిగుంట మండలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో లోకేష్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల వ్యవధిలోనే 16,000 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఏడాది మరో 10,000 పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జూలై 15 నుంచి 'ఇంటింటి ప్రచారం' చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా, ప్రతిపక్ష పార్టీల వైఖరిని ప్రస్తావిస్తూ.. కార్యకర్తలు చెడు లక్షణాలను అలవర్చుకోవద్దని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా లోకేష్ పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడంతో పాటు, పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేటీఆర్, హరీష్ రావు

- జూపల్లి కోసం తెలంగాణ భవన్‌లో నిరీక్షించిన బీఆర్ఎస్ నేతలు
- గన్ పార్క్‌కు బయలుదేరిన హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- హరీష్ రావును అడ్డుకుని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- తెలంగాణ భవన్ ఎదుట రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు
- తెలంగాణ భవన్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది



హైదరాబాద్ **(రాజనీతి ప్రతినిధి)**: తెలంగాణ అప్పుల అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావుకు సవాల్ విసిరిన బీఆర్ఎస్ నాయకత్వం చేపట్టిన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ముందుగా ప్రకటించినట్లుగా తెలంగాణ అప్పులపై చర్చ కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్‌కు వస్తారని బీఆర్ఎస్ నాయకులు ఎదురుచూశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ భవన్‌కు చేరుకుని పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. అనంతరం హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి అమరవీరుల స్థూపం (గన్ పార్క్) వైపు బయలుదేరారు. అయితే గన్ పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో హరీష్ రావు కాలినడకన వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ హరీష్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ భవన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ ఘటనతో తెలంగాణ భవన్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం కేటీఆర్ తెలంగాణ భవన్‌లోనే వేచి ఉండగా, భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# జమ్మూ, కాశ్మీర్ జాతీయ రహదారి వయాడక్ట్‌ను నేడే ప్రారంభం




న్యూఢిల్లీ **(రాజనీతి ప్రతినిధి)**: జమ్మూ & కాశ్మీర్‌లో, రాంబన్ జిల్లాలోని రామ్సూ సమీపంలో ఉత్తరం వైపు వెళ్లే రహదారిపై 810 మీటర్ల పొడవైన వయాడక్ట్‌ను మరియు చీఎ-44 పై దిగ్డోల్ నుండి పంథ్యాల్‌ను కలిపే దక్షిణం వైపు వెళ్లే రహదారిపై 3.5 కిలోమీటర్ల ఆూ-03 సొరంగాన్ని ?680 కోట్ల మొత్తం వ్యయంతో విజయవంతంగా పూర్తి చేశాము. ఈ ఇంజనీరింగ్ అద్భుతాలు రాంబన్--బనిహాల్ మార్గంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని తప్పించుకుంటూ, కాశ్మీర్ లోయకు సురక్షితమైన, వేగవంతమైన మరియు అన్ని కాలాల్లోనూ అనుసంధానాన్ని కల్పిస్తాయి. ఈ ప్రాజెక్టులు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి, రహదారి భద్రతను మెరుగుపరుస్తాయి మరియు పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు, రక్షణ వాహనాలు, సరుకు రవాణా మరియు నిత్యావసర వస్తువుల రాకపోకలు ఏడాది పొడవునా సజావుగా సాగేందుకు వీలు కల్పిస్తాయి. 2026 శ్రీ అమర్‌నాథ్ యాత్రకు ముందు, 03.07.2026న వాహనాల రాకపోకల కోసం తెరవబడనున్న ఈ చారిత్రాత్మక ప్రాజెక్టులు, యాత్రికులకు సురక్షితమైన మరియు మరింత నమ్మకమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు, ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేస్తాయి, పర్యాటకం, వాణిజ్యం మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తాయి, మరియు జమ్మూ ట కాశ్మీర్ జాతీయ రహదారి నెట్‌వర్క్ యొక్క పటిష్టతను పెంచుతాయి.

# పులివెందుల పట్టణంలో అత్యాధునిక కమాండ్, కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన కర్నూలు రేంజ్ డి.ఐ.జి, కడప జిల్లా ఎస్.పీ



పులివెందుల **(రాజనీతి ప్రతినిధి)**: ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ మరియు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన పోలీసు స్పందనను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో పులివెందుల పోలీస్ స్టేషన్ ప్రథమ అంతస్తులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పులివెందుల కమాండ్ ట కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. దీనిని గురువారం సాయంత్రం కర్నూలు రేంజ్ డి.ఐ.జి శ్రీ డా. కోయ ప్రవీణ్ ఐ.పీ.ఎస్ వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ ప్రారంభించారు. పులివెందుల పట్టణంలో గత అనేక సంవత్సరాలుగా దొంగతనాలు, దోపిడీలు, గొడవలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే సంఘటనలు చోటుచేసుకున్న సందర్భాల్లో నేరస్తులను గుర్తించడం, నేరాల ఛేదన, ప్రజల రక్షణ వంటి అంశాలు పోలీసు శాఖకు ఒక పెద్ద సవాలుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను సమర్థవంతంగా నిరోధించడం, నేరస్థులను త్వరితగతిన గుర్తించడం, ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించడం మరియు పోలీసు సేవలను మరింత మెరుగుపరచడం కోసం వైఎస్ఆర్ కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. సూచనల మేరకు ఈ కమాండ్ ట కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టబడింది. అన్ని కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కమాండ్ ట కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించబడి, వాహనాల రాకపోకలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ట్రాఫిక్ పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితులు మరియు అత్యవసర సంఘటనలను 24ఞ7 పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేయబడ్డాయి. దీనివల్ల నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత మరియు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన మరింత వేగవంతం కానుంది. అంతేకాకుండా, ప్రజలకు అత్యవసర హెచ్చరికలు, ట్రాఫిక్ సూచనలు, తప్పిపోయిన పిల్లలు లేదా వ్యక్తుల వివరాలు, ప్రజా భద్రతకు సంబంధించిన ప్రకటనలు మరియు ఇతర అత్యవసర సమాచారాన్ని వెంటనే చేరవేయడానికి స్పీకర్ వ్యవస్థ కూడా ఏర్పాటు చేయబడింది. ఈ స్పీకర్లు క్రింది ముఖ్య ప్రాంతాలలో ఏర్పాటు చేయబడ్డాయి. ఈ స్పీకర్ వ్యవస్థ ద్వారా కమాండ్ ట కంట్రోల్ సెంటర్ నుండి నేరుగా ప్రజలకు అత్యవసర హెచ్చరికలు, ట్రాఫిక్ మళ్లింపు సూచనలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సూచనలు, తప్పిపోయిన పిల్లలు లేదా వృద్ధుల సమాచారం, ప్రజా భద్రతకు సంబంధించిన అవగాహన సందేశాలు మరియు పోలీసు శాఖ ప్రకటనలను తక్షణమే ప్రసారం చేసే సౌకర్యం కల్పించబడింది. ఈ ప్రాజెక్టు కింద కమాండ్ ట కంట్రోల్ సెంటర్ మౌలిక వసతులు, సీసీ కెమెరాల ఏర్పాటు, పబ్లిక్ అడ్రస్ స్పీకర్ వ్యవస్థ, మానిటరింగ్ వ్యవస్థ, నెట్‌వర్కింగ్, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాలు మరియు ఇతర అవసరాల కోసం సాంకేతిక అంచనా (జుర్అఝ్వ) సిద్ధం చేయగా మొత్తం రూ.32,62,495/- (అక్షరాల ముప్పై రెండు లక్షల అరవై రెండు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) వ్యయం అవుతుందని నిర్ధారించబడింది.

# స్పీడ్ పోస్ట్‌తో దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా: సీపీ సజ్జనార్



హైదరాబాద్ న్యూస్ **(రాజనీతి ప్రతి నిధి)**: దేశ వ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈరోజు(గురువారం) మీడియాతోమాట్లాడుతూ అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కలకలం.. 20 మంది మహిళలు అరెస్ట్.




హైదరాబాద్ **(రాజనీతి ప్రతినిధి)** జులై 02: హైదరాబాద్ లోని శంషాబాద్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో భారీ వీసా మోసం వెలుగుచూసింది. నకిలీ వీసాలతో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలను ఇమ్మిగ్రేషన్ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు.పోలీసుల సమాచారం ప్రకారం.. సదరు మహిళలంతా ఒమన్ ఎయిర్‌వేస్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ తనిఖీలు నిర్వహిస్తుండగా, వారు సమర్పించిన వీసాలు నకిలీవని (ఖీఎవ ఎఱయిం) అధికారులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇమ్మిగ్రేషన్ సిబ్బంది వారిని వెంటనే అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ క్రైమ్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు.పోలీసుల విచారణలో బాధితులు కన్నీరుమున్నీరైనట్లు తెలుస్తుంది. ఉపాధి కోసం తాము విదేశాలకు వెళ్లేందుకు ఒక ట్రావెల్ ఏజెంట్‌ను ఆశ్రయించామని, అతను అసలు వీసాలు అని చెప్పి తమ వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేశాడని మహిళలు వాపోయారు. తమకు ఎలాంటి తప్పు తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు, సదరు మహిళలను మోసం చేసిన ముఠా, ఏజెంట్ ఎవరనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సమాచారం అందుతుంది.

# ప్రభుత్వ ఆసుపత్రిని నిర్లక్ష్యానికి నిలయంగా మార్చిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి -- సీపీఐ.




అసిఫాబాద్ **(రాజనీతి ప్రతినిధి)** జులై 02: కుమురం భీం అసిఫాబాద్ జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో వెలుగులోకి వచ్చిన సూపరిండెంట్ మరియు కొంతమంది వైద్యులు విధుల నిర్లక్ష్యం, నకిలీ హాజరు నమోదు, పర్యవేక్షణ వైఫల్యం అత్యంత ఆందోళనకరమైన విషయం. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్, కొందరు వైద్యులు విధులకు హాజరు కాకుండానే ముందుగానే హాజరు నమోదు చేయడం, మరికొందరు హాజరు నమోదు చేసిన తర్వాత ఆసుపత్రిని విడిచి వెళ్లడం బయటపడటం ప్రభుత్వ వైద్య వ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనం. కుమురం భీం అసిఫాబాద్ జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో వెలుగులోకి వచ్చిన సూపరిండెంట్ మరియు కొంతమంది వైద్యులు విధుల నిర్లక్ష్యం, నకిలీ హాజరు నమోదు, పర్యవేక్షణ వైఫల్యం అత్యంత ఆందోళనకరమైన విషయం. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్, కొందరు వైద్యులు విధులకు హాజరు కాకుండానే ముందుగానే హాజరు నమోదు చేయడం, మరికొందరు హాజరు నమోదు చేసిన తర్వాత ఆసుపత్రిని విడిచి వెళ్లడం బయటపడటం ప్రభుత్వ వైద్య వ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వ ఆసుపత్రి అనేది పేదలు, గిరిజనులు, కూలీలు, సామాన్య ప్రజలకు చివరి ఆశ్రయం. అలాంటి ఆసుపత్రిలో బాధ్యతాయుతంగా సేవలందించాల్సిన వైద్యులు విధులను నిర్లక్ష్యం చేయడం వల్ల రోగుల ఆరోగ్యం, ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్

# కవిత అరెస్టు పర్వంలో పోలీస్ దాష్టీకం..! ఈడ్చుకెళ్లి.. రాళ్లపై పడేసి.. కారు డోరుకు ఢీకొట్టి..!



హైదరాబాద్ **(రాజనీతి ప్రతినిధి)** (జులై 02): ఉద్యమకారుల భూపోరాటంలో పోలీసుల అత్యుత్సాహం బయటపడింది. వారి దాష్టీకానికి కవిత తీవ్ర గాయాలపాలయ్యారు. ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు పాటించకుండా.. రక్షణ లేకుండా ఆమెను బరబరా ఈడ్చుకెళ్లేందుకు ఉత్సాహం చూపారు. అసలే టైం ఇవ్వలేదు. ఇలా వచ్చి అలా ఆ ఆందోళనను భగ్నం చేసేందుకు హడావుడి చేసిన పోలీసులు.. కవితను అరెస్టు చేసే క్రమంలో వేసిన తప్పటడుగులు .. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పోలీసుల దాష్టీకాలను తలపించాయి.మహిళా కానిస్టేబుళ్లు కవితను చేతులతో ఆమాంతం ఎత్తుకెళ్లే క్రమంగా ఈడ్చుకెళ్లినట్టుగా తీసుకెళ్లారు. అక్కడ మొత్తం బండ రాళ్లున్నాయి. చాలా దూరం ఆమెను అలాగే తీసుకెళ్లారు. ఉద్యమకారులు, టీఆరెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఆమెను అంతే హడావుడిగా తరలించాలని చూసిన పోలీసులు.. అక్కడే బండరాళ్లపై ఆమెను కింద పడేశారు. ఆమె కింద పడిపోవడంతో లేపడానికి ప్రయత్నమేమీ జరగకపోగా.. చుట్టూ ఉన్న మహిళా పోలీసులు కూడా ఆమెపై అదుపు తప్పి పడిపోయారు. ఆ గుంపు కిందే ఆమె కొద్ది క్షణాల పాటు ఉండిపోయారు. ఆ తరువాత ఆమెను బయటకు లాగి... కనీసం కొంచెం సేపు కూడా సేద తీరనివ్వలేదు. అదే ఊపుతో.. అంతే హడావుడిలో తరలించే క్రమంలో కారు వద్దకు బరబరా లాక్కెళ్లారు. పలు సెక్షన్లపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఆమెను సాయంత్రం వదిలేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీసుల చర్యపై ఆమె సీఎంను, డీజీపీ వైఖరిపై మండిపడ్డారు. మహిళలను ఈ విధంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడం పట్ల ఆమె తీవ్రంగా విమర్శించారు. ఉద్యమకారులపై లాఠీలు విరిగేలా కొట్టించి, రక్తం చిందించేలా చేసిన కాంగ్రెస్ సర్కార్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. మీకు చేతగాకపోతే ఎందుకు హామీలిచ్చారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరేంత వరకు వదిలేదన్నారు.

# మడకశిర సీనియర్ టీడీపీ నేత లక్ష్మీనరసప్ప కన్నుమూత



మడకశిర **(రాజనీతి ప్రతినిధి)**: మడకశిర నియోజకవర్గం, కర్ణాటక బోర్డర్ పరిధిలోని మాల కులంలో జన్మించి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు మరియు ాాణజజ బ్యాంక్ మాజీ అధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసప్ప గారి మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మడకశిర నియోజకవర్గంలో మాల కులానికి ఎల్లప్పుడూ అండగా నిలబడుతూ... ఎన్నో కేసులు, ఎన్నో ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొని, అధికారులతో మరియు పోలీస్ స్టేషన్లలో ఎఎతీఅన్రవ సమస్యలను పరిష్కరించి సమాజానికి అండగా నిలిచిన ఒక గొప్ప వ్యక్తిని ఈరోజు మన మాల కులం కోల్పోవడం చాలా బాధాకరం. శ్రీ లక్ష్మీనరసప్ప గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు కొండంత ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ... **HRCCI** పెనుగొండ డివిజన్ చైర్మన్ ఎం.ఎన్. మూర్తి మరియు జిల్లా వర్కింగ్ చైర్మన్ ఎం. నాగేంద్ర గారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి



తెలంగాణ బ్యూరో **(రాజనీతి ప్రతినిధి)**: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల్ మాటేడు గ్రామ సర్పంచ్ తన కుమారుడు. హర్షవర్ధన్ యాదవ్ ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది అతన్ని ఆదర్శం తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు మేధావులు అందరూ సర్కార్బడులో పంపించి తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు బడి ఫీజుల నుండి కాపాడి అందరికీ మాటేడు గ్రామ సర్పంచ్ నాగపోయిన సునీల్ గారిని ఆదర్శవంతం తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ స్టేట్ సెక్రటరీ మాంకాల అశోక్ అభినందించారు.

# ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు 50% వర్క్ ఫ్రమ్ హోమ్: రేఖా గుప్తా.



న్యూఢిల్లీ **(రాజనీతి ప్రతినిధి)**: ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ను నోటిఫై చేసింది. ఈ ప్రణాళిక నవంబర్ 1, 2026 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు అమలులో ఉంటుంది. గ్రాజ సర్టిఫికెట్ లేని వాహనాలకు ఇంధనం నిరాకరించడం, నవంబర్ 1 నుండి జనవరి 31 వరకు కూల్చివేతలు మరియు సివిల్ నిర్మాణాలపై నిషేధం, ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులకు 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్, మరియు నవంబర్ 1 నుండి పార్కింగ్ ఛార్జీలు రెట్టింపు వంటి చర్యలు ఇందులో భాగంగా ఉన్నాయి.

# విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి: షీ టీమ్



ఆసిఫాబాద్ **(రాజనీతి ప్రతినిధి)**: జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ పట్టణంలోని ఝెఔ=జీజ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు, చదువు ప్రాధాన్యతపై ప్రేరణాత్మక క్లాసులు తీసుకున్నారు. ముఖ్యంగా 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పిస్తూనే, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత ఫోటోలు పోస్ట్ చేయవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా వల్ల మానసిక ఒడి పెరిగి చదువు దెబ్బతింటుందని పేర్కొన్నారు. విద్యార్థినులకు ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీమ్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణశ్రీ, సిబ్బంది స్వప్న, రజని తదితరులు పాల్గొన్నారు.

# జైనూర్ మండలం భూషిమెట్ట గ్రామం లో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం.



కుమురం భీమ్ ఆసిఫాబాద్ **(రాజనీతి ప్రతినిధి)**: ఈరోజు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం భూషిమెట్ట గ్రామంలో ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం కళాకారులు వివిధ నాటకాలు, జానపద పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు ద్వారా యువతకు, గ్రామ ప్రజలకు పలు సామాజిక అంశాలపై అవగాహన కలిగించారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, మహిళలు, పిల్లల భద్రత చట్టాలపై అవగాహన, పోలీస్ శాఖతో ప్రజల సహకారం వంటి అంశాలను కళాత్మకంగా వివరించి ప్రజలను చైతన్యవంతులను చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి జైనూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ విక్రమ్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 'రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా 46 మంది కాంగ్రెస్ నేతలు.. అధిష్టానానికి లేఖలు'



హైదరాబాద్ న్యూస్ **(రాజనీతి ప్రతినిధి)**: హైదరాబాద్ :ముఖ్యమంత్రి పదవి నుంచి రేవంత్‌రెడ్డిని తప్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు హైకమాండ్‌కు లేఖలు రాశారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియా చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత రాజకీయాలపై స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డికి, ఆయన మంత్రివర్గంలోని మంత్రులకు మధ్య గ్యాప్ బాగా పెరిగిందని ఆరోపించారు. ఇటీవల రేవంత్‌రెడ్డి చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలు పార్టీకి తీవ్రంగా నెగెటివ్ అయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లోనే 46 మంది నాయకులు సీఎంకు వ్యతిరేకంగా ఉన్నారని, రేవంత్‌రెడ్డిని మార్చాలంటూ పలువురు మంత్రులు సైతం అధిష్టానాన్ని కోరినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డిని ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్‌లు మాత్రమే కాపాడుతున్నారని ఏలేటి వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి కారణంగానే రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీల మధ్య కూడా విభేదాలు వచ్చాయని అన్నారు. గతంలో రేవంత్‌రెడ్డిపై మీనాక్షి నటరాజన్ నివేదిక సమర్పించారని.. ఆ నివేదికను మనసులో పెట్టుకునే ఆమెకు ఎంపీ పదవి రాకుండా రేవంత్‌రెడ్డి అడ్డుకున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు

# పెండింగ్ లో ఉన్న ఫీజుల బకాయిలన్నీ విడుదల చేయాలని కోరుతూ కాలేజీ బంద్.



ఆసిఫాబాద్ జులై 02 **(రాజనీతి ప్రతినిధి)**: ఈరోజు రాష్ట్ర బీసీ జేఏసీ మరియు జాతీయ బీసీ జేఏసీ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు కొమురం భీం జిల్లాలో కాలేజీ బంద్ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు రమేష్ రూపునర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహు కుమార్ మరియు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కాలేజీలను బందు చేయించిన తర్వాత కొంరం భీమ్ఆసిఫాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రమేష్ రూపనార్ మాట్లాడుతూ పాత పద్ధతిలోనే ఫీజుల రియంబర్స్మెంట్ విధానాన్ని అమలు చేయాలని గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పేద విద్యార్థుల పై చదువులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా ఈరోజు ఇంటర్ మరియు డిగ్రీ కాలేజీలో బందును నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# త్వరలో రాజకీయ సమరానికి సిద్ధం కాబోతున్న పార్టీలు...ఏపీలో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం!




కడప: **(రాజనీతి ప్రతినిధి)**: ఏపీ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సమగ్ర కుటుంబ సర్వే పూర్తిచేసి, బీసీల రిజర్వేషన్లపై కమిషన్ నివేదిక అందజేయగానే ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని యోచిస్తోంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ కూడా జరుగుతోంది. జులై నెలలో రిజర్వేషన్లు ఖరారు చేసి, సెప్టెంబరులో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రణాళిక జరుగుతున్నట్లు సమాచారం.

# ఆగస్టు 30న నీట్ పీజీ




న్యూఢిల్లీ **(రాజనీతి ప్రతినిధి)**: దేశంలో మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నీట్ పీజీ – 2026 పరీక్షను ఆగస్టు 30న నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్బీఈ) నోటిఫికేషన్ విడుదల చేసిం ది. అభ్యర్థులు ఆన్లైన్లో బుధవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్ష కేంద్రాల సమాచారం ఆగస్టు 11న ప్రకటిస్తారు. సెప్టెంబర్ 30న ఫలితాలు వెల్లడించనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు గణిత ఉపాధ్యాయురాలి దాతృత్వం



పీలేరు (రాజనీతి ప్రతినిధి) :-స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలు పి. ఖుదిషియా బేగం పాఠశాల,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగర్థం ఆటోమేటిక్ బ్లూటూత్, ఎలక్ట్రానిక్ బెల్, యాంబిల్ ఫైర్, స్పీకర్ వైర్లెస్ మైక్ బహుకరించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటోమేటిక్ బెల్ వలన ఉదయం నుండి సాయంకాలం వరకు అన్ని పీరియడ్లకు సరైన సమయంలో మ్రోగుతుందని పట్టణంలో ఏ పాఠశాలకు లేని సౌకర్యం తమ ఉర్దూ పాఠశాలకు ఇచ్చిన ఘనతగణిత ఉపాధ్యాయురాలి దాతృత్వం చేయడం హర్షించేదగ్గ విషయమని అన్నారు అలాగే గణితంలో ఖుదిసియా బేగం అనేక ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి విద్యార్థులను చదువు పట్ల ప్రోత్సహించారని తెలిపారు అంతేకాకుండా ఉర్దూ అకాడమీ నుండి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు బాబు నాయక్ పద్మావతి లు పాల్గొన్నారు

# శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్




శ్రీసిటీ, జూలై 2 (రాజనీతి): ఆంధ్రప్రదేశ్‌ను విద్య, ఉపాధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్య--పరిశ్రమల అనుసంధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం శ్రీసిటీలోని తాత్కాలిక క్యాంపస్‌లో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (రా×ఖ)ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించే విద్యా విధానం అవసరమని పేర్కొన్నారు. శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక వాతావరణం, 31 దేశాలకు చెందిన 250కుపైగా కంపెనీల భాగస్వామ్యంతో అమలవుతున్న వర్క్--స్టడీ డ్యూయల్ మోడల్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ విధానంలో విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌లు చేస్తూ అనుభవాన్ని సంపాదించే అవకాశం కలుగుతుందని తెలిపారు. శ్రీసిటీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఎస్ఐయూ పాలకమండలి ఛైర్మన్ శ్రీనిరాజు మాట్లాడుతూ, నాలుగేళ్ల డిగ్రీ పూర్తయ్యే నాటికి విద్యార్థులు రెండేళ్లకు పైగా పరిశ్రమ అనుభవంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలతో బయటకు వస్తారని తెలిపారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు నెలకు కనీసం రూ.10 వేల స్టైఫండ్ అందించే విధంగా పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. విద్యార్థులలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు 'స్టేషన్--ఎస్' ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం పాఠ్యాంశాలను నవీకరిస్తున్నట్లు వెల్లడించారు. 2026--27 విద్యా సంవత్సరానికి బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, బీబీఏ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, డిజిటల్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఎస్ఐయూ గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు, పాలక మండలి ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవల్లో నాణ్యతే లక్ష్యం: ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా సమన్వయ అధికారి



మదనపల్లి (రాజనీతి ప్రతినిధి): రోగులకు అందే వైద్యసేవల్లో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ పి. లోకవర్ధన్ బుధవారం మదనపల్లిలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ మరియు ఆనంద్ బాబు హాస్పిటల్స్‌ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ లబ్ధిదారులను ఆయన వ్యక్తిగతంగా కలిసి మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది ప్రవర్తన, మందుల పంపిణీ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందుతున్న వైద్యంపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యాలకు ఆయన సూచించారు.

# జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తున్నాం-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లి, జూలై 02 (రాజనీతి ప్రతినిధి): జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (రాజూవఎఋశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ -రా×=) కార్యక్రమం పురోగతిపై గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం (జుజ×) అధ్యక్షతన... రాష్ట్రంలోని జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలు, పురోగతి, క్షేత్రస్థాయి చర్యలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవతో కలిసి జిల్లా ఎన్నికల అధికారు(ణజూ)లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మదనపల్లి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, క్షేత్రస్థాయి పురోగతి, నమోదు మరియు పరిశీలన కార్యక్రమాలపై జిల్లా వారీగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి స్థాయిలో పరిశీలన, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో 12,32,439 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటివరకు 12,22,287 మంది ఓటర్లకు 99.18 శాతం మేర ఎలక్షన్ ఫార్మ్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియలను వేగవంతం చేస్తున్నట్టు పేర్కొన్నారు. 4,74,804 మంది డిజిటలైజేషన్ ప్రక్రియ 38.53 శాతం పూర్తయ్యిందని, బుక్ ఏ బి. ఎల్.వో ద్వారా 3852 కాల్స్ మాట్లాడి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, ఫారంల పంపిణీ, మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియ తదితర అంశాలలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ వివరించారు. ఈ వీసీలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖ నూతన సారథితో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతల సౌజన్య భేటీ



కడప (రాజనీతి ప్రతినిధి): వైద్యారోగ్య శాఖ కడప రీజినల్ డైరెక్టర్‌గా కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి డాక్టర్ గీతా బాయి గారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సౌజన్య భేటీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. శివయ్య, కడప జిల్లా అధ్యక్షులు రఘురాం నాయుడు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎస్. రెడ్డమ్మ, జిల్లా మహిళా నాయకురాళ్లు శ్రీమతి ఆముద, శ్రీమతి శ్రీదేవి, ముని లక్ష్మి దేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు పద్ధతులు పాటిద్దాం.. డెంగీని ఓడిద్దాం: డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య



మదనపల్లి (రాజనీతి ప్రతినిధి): "మూడు పద్ధతులు (పరిశీలించండి, శుభ్రపరచండి, మూతలు పెట్టండి) పాటిద్దాం - డెంగీని ఓడిద్దాం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తేవాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి.ఎమ్.హెచ్.ఓ) డాక్టర్ లక్ష్మీనరసయ్య, జిల్లా మలేరియా అధికారి (డి.ఎమ్.ఓ) రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా గురువారం (02/07/2026) జిల్లా కేంద్రమైన మదనపల్లిలోని డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయం నుండి అనిబెసెంట్ సర్కిల్ వరకు నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుతం డెంగీ జ్వరాలు ప్రజా ఆరోగ్య సమస్యగా మారాయని, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నియంత్రణ సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మరియు నీటి నిల్వలపై మూతలు ఉంచాలని సూచించారు. ఈ విషయాలపై ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ర్యాలీ అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అందరితో డెంగీ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.బి. అధికారి డాక్టర్ రాధిక, పరిపాలన అధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్.ఓ. ఓబుల్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లాఖాన్, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎల్టీ శివ, ఎస్టీఎస్ ప్రభాకర్, పట్టణ ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు దాతల వితరణ.. విద్యార్థులకు వరం

## -సమాజ సేవలో దాతలు ముందుకు రావడం అభినందనీయం : ఎంఈవో బాబు నాయక్




పీలేరు, జూలై 2 (రాజనీతి ప్రతినిధి ): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహాయం వారి విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బాబు నాయక్ అన్నారు. పీలేరు మండలం లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో గురువారం ఏ.బీ.సీ. సంస్థ చైర్మన్ శ్రీమతి సుమలత తన తండ్రి రాజేంద్ర ఆచారి తరఫున సుమారు రూ.10 వేల విలువైన నోటుబుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, కంపాస్ బాక్సులు, పలకలు తదితర విద్యాసామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు బాబు నాయక్, పద్మావతి ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో బాబు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అత్యధికులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని, ప్రభుత్వం అందించే సౌకర్యాలకు తోడు దాతలు తమ వంతు సహకారం అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలవాలని కోరారు. దాతలు అందించిన విద్యాసామగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పద్మావతి, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు రేఖ, మమత, సురేష్, సీఆర్పీ శ్వేత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Smt.kakarla padmaja, Published at Do.No.3-267/5, Ragavendra Colony, Greemspeta, Chittoor Dist, Ap. and Printed at Prajasakthi Press, Renigunta road, Tirupati, Chittoor, A.P. Editor : N.Nagaraju, RNI No. APTEL/2013/49614